# ఈద్ ముబారక్

## జ్వాలాముఖి



నెల రోజులుగా సాగుతూన్న రోజాల వ్రతం (ఉపవాస దీక్ష) ముగిసుకు రానే వచ్చింది-ఆఖరి ఉపవాస దీక్షకు ఆ సాయంత్రం ఖర్జూర నీరాలు వదిలి అల్విదా చెప్పారు అల్లా భక్తులు-

మక్కా మసీదు వద్ద లెక్కలేనన్ని తినుబండారాల తోపుడు బండ్లున్నాయి. రోజా వుంచడం వల్ల జఠరాగ్ని పెరిగిన వారు నాలుక రుచుల క్షుద్రత్వానికి కట్టుకోలేని వారు మిరపకాయ బజ్జీలను చేసి రెచ్చిపోతున్నారు-జనం కిటకిటలాడుతూంది-వెల్లాఖ్యగా సాగిన ఆకలియాత్రల వైరుధ్యాల నాటకం చరమాంకం చేరుకుంది.

కథలు కన్నీళ్ళు కలల కాంతి పుంజాలు రక్తి ముక్తి జీవన తరంగాలు అన్నీ అంగడి ద్రవ్యాలుగా మారిన విచిత్ర దృశ్యం.

హైద్రాబాద్ పురాని షహర్‌లో (పాత బస్తీ) మక్కా మసీదు నుంచి మదీనా హోటల్ దాకా సాగుతున్న రంజాన్ బజారు ఈ రాత్రి విశృంఖలంగా చెలరేగింది.

రాత్రిని పగలు చేస్తున్న విద్యుద్దీపాల కాంతి-వివరీతమైన పండుగ కొనుగోళ్ళ జనం రద్దీ - వచ్చి పోయే వాహనాల ఆటంకం-ట్రాఫిక్ జాం-పోలీసు యూనిఫారాల కుండే అనేకానేక జేబుల పర మార్థం-మధ్య తరగతి పరాధీనత - అసఫ్ జాహీల వారసత్వ ఔన్నత్యం - సాంఘికార్థాన్ని కోల్పోయిన మత విశ్వాసాల కొన ఊపిరి- సంక్షోభంలో పడ్డ విలువల విషాదం-ఫ్యూడల్ సాంప్రదాయాల శిథిల సంస్కృతి ఆత్మ స్థైర్యాన్ని పూర్తిగా కోల్పోతూన్న నగర జీవితం-అన్నీ ఒక్క సారిగా కలిసిపోయిన వివశత్వం.

వంగిపోయే రంజాన్ బజారులోకి కలభాల్లా వచ్చిపడుతున్నాయి మధ్య తరగతి మందహాసాలు-ఏడాదికో దినం-అల్ప సంతోషానికి అంత విడుపు. రేపటి చింతను పండుగ రోజైనా మరుద్దామని ఈనాటి తగులవేత నిన్నటి విషాదంలా వెంటాడుతూన్న బజారు జోరు-జీవితానికి క్షణికంగా లభిస్తున్న విపరీతాల హుషారు-బుద్ధి పని చేయకుండా అడ్డుకునే అష్టకాలగోల-

ఇంతలో పత్రికలమ్మే కుర్రాడు వచ్చి అద్భుతం చేసేశాడు- "ఆజ్ కీ తాజా ఖబర్" అంటూ ఆ సాయంత్రమే విడుదలైన "సియాసత్" ఈవినింగ్ ఎడిషన్ గురించి అరుస్తున్నాడు - పండుగ వార్తల్ని తెలియ జేసే ప్రత్యేకాంశం బంధాన్ని "జమీమా" అంటూ అమ్ముతున్నాడు. జనం విశేషలకోసం మర్నాటి పండుగ ఖాయం అవునా కాదా అని తెలుసుకోవడానికి గుమికూడింది. సప్లిమెంటును కొంటున్నారు. మోసెస్‌లా, మధ్య మధ్య మొగ్లేఆజంలా కుర్రాడు వినిపిస్తూన ఉర్దూ వార్తల్ని వింటున్నారు.

మక్కా, కరాచీ, ఢిల్లీ, అలీగఢ్, లఖ్నో ముస్నగు ప్రాంతాల్లో చంద్రదర్శనం జరిగిందట. మర్నాడు రంజాన్ పండుగ చేసుకోమని మతాధి పతులు ప్రకటించారట.

"క్యా అచ్ఛీఖబర్ సునాయారభై అల్లా తుంకో అచ్ఛారఖే" అంటూ వాణ్ణి అభినందించారు. ట్రాన్సిస్టర్లు వింటూన్న మార్వాడీలు బీ.బీ.సీ వార్తల్లో పండుగ ఖాయమన్న వార్త తెలుసుకొని ఎగిరిగంతేశారు. నెల్లాళ్ళ క్రితం చూసిన రంజాన్ చంద్ర రేఖను మళ్ళీ చూడాలని ముచ్చటపడి ఆకాశం కేసి గంటల తరబడిగా చూస్తున్న పాతకాళ్ళ మనుషుల్ని తట్టి తట్టి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. చంద్ర దర్శనం కానీకుండా అడ్డుపడిన మేఘాల్ని "ఉజాడ్ మాతేమిలా" అంటూ తిట్లు సాగిస్తున్నారు, అయినా కుర్రాడు యింకా ఏం చెబుతాడో విందామని దగ్గరికి పోతున్నారు. వాడు మొత్తం జనాభానే ఆకర్షించి దుకాణ దార్లకు కోపం తెప్పించాడు.

. గుక్క తిప్పు కోకుండా గంట పేపు అరచి ఆ కుర్రాడు భూకంపం పుట్టించాడు. తెచ్చిన పత్రికలన్నీ అమ్మేసి తన పండుగ ప్రయత్నంలో పరుగుతీశాడు.

ఆకలి గుర్తుకు రాగానే మదీనా హోటల్ ప్రవేశించాను. అక్కడ ాతీయ దృశ్యం పిక్కుతింటూంది! అర డజన్ బటలు తిన్న మున్సిపల్ ఇంజనీర్, కాంట్రాక్టరు అందిచ్చిన మసాలా పాన్ వేసుకొని సిగరెట్ వెలిగించి బిర్యానీ ాగా లేదని పెదవి విరుస్తున్నాడు. పళ్ళ మధ మిగిలి పోయిన రుచుల అవశేషాల్ని పుల్లతో లాగి తాంబూలంతో కలిపి నములు న్నాడు. ఎదురు చూస్తున్నారు. ఇంకా లస్యం ఎందుకా అని కంట్రాక్టరు కవరు దిచ్చాడు లెక్క చూసుకున్నాడు ఇంజనీరు. ఔందరు తప్పక వస్తుందని ధైర్యం చెపా డు. ఆ తర్వాత వర్సెంటేజ్ కూడా ఈం లన్నాడు. తన బేగం ఖైదులకు వస్తుంద లేచాడు. అనుమానంగా వున్న కాంట్ాక్టరుకు నాలుక తీసి చూపి ఇది గాలిపట కాదని, వారం తర్వాత కలవమన్నాడు. ంగి వంగి సలాములు చేసిన కాంట్రాక్ట బయటపడ్డాడు. వస్తు వసికడుతున్న దిలా భావించి "మజ్బూరీకా నాం మహాత్మగాంధీ" అంటూ లేచాడు

ఒక గుంపు పరుగు తీ డాన్ని బయట చూశాను. వెంబడించాను. హ్యారీస్ హోటలు వాడు ఫలితాలు ప్రకటిస్తున్నాడు. లాటరీ, బహుమతిగా సైకిలు మో ారు, షెహరీన్ హోటలు యజమానికి పో యింది. బహుశా ఆ హోటల్ వాకి లాటరీ మొదటి బహుమతి టీ-వీ పెట్టె వీడికి స్తుందని జనం దృఢీకరించేసింది.

రంజాన్ మాసమంతా ఈ హోటళ్ళలో సాయంత్రం కాగానే హారీస్, హలీం అనే గోధుమ అన్నం కలిసిన మసాలా మాంసం పొర్వాకొచి అమ్ముతారు, వేలాది జనం దీ కెగబడతారు. దినమంతా మసాలాలో ఉ ంగిన పాత్రబట్ట మూతను రోజా వదిలే సమయానికి తీసి అమ్ముతారు. దీనికి ఈ హోటల్ వాడు టికెట్లుపెట్టి అమ్మా . ఆ హోటల్ వాడు స్పెషల్ బిర్యానీకని లాట్రీ టిక్కెట్ల ఆకర్షణ పెట్టాడు. వీటి మధ్య వేలాది జనం అదృష్టాన్ని చూసుకుంది. సన్నను సున్న, హాళ్ళకి హాళ్ళ – పోతే కొందరికి చంచాలు, రికాబీలు, కటోరాలు, ఫ్లాస్కులు, బిస్కెట్లు, షర్బత్ సీసాలు, రస్లు, జాడీలు దక్కుతాయి.

అరబ్బు దేశాల నుండి దొంగ చాటుగా చేరవేసిన విదేశీ సరుకంతా గుల్జార్ హౌస్ దగ్గర అమ్మడుపోతుంది. దీని వల్ల కొందరు సాహెబులు ఏపకుమేకులయ్యారు. దీనికి కన్నుగుట్టిన మార్వాడీలు కాలుదువ్వు తున్నారు. రంజాన్‌లో ఆఖరి శుక్రవారం నాడు బోనాల ఊరేగింపు.

ఇక్కడ హిందూస్తాన్ పాకిస్తానులుగా ప్రాంతాలు చీలి వున్నాయి. నల్ల డబ్బు రెండు వైపులా రాజ్యం చేస్తుంది. ఈ విధంగా యీ ప్రాంతంలో వర్గ చైతన్యం నంచి మత విద్వేషం రాజుకుని వుంది. దీన్ని పెంచిపోషించే రాజకీయ పార్టీలు పాలక ప్రభువులూ వున్నారు. ఆకలి సమస్య కోసం అందరూ ఏకం కాకుండా పాత బస్తీ ప్రధాన పాత్ర వహిస్తూంది. రమీజాబీ ఆందోళనలో వీరూ వి ప్పలేదు. ఆసాములు మారకున్నా చరులు మారతారు.

ఢీ కొంటూన్న వైరుధ్యాల వ్యాఖ్యానం లాంటి జన జీవితాన్ని వేసే క్రమంలో రంజాన్ బజారు వచ్చేశాను. అబాల గోపాలానికి ఆపాద మస్తకం అలంకారాలు సైజు ఆడా మగా అవసరాల కను లక్ష్మీ లహజాతో అమ్మడు పో డబ్బు ప్రయత్నం జరిగాక రాత్రి ఆత్రంగా ముగించుకొని మేకప్ పాన్లు నములుతూ రిక్షాల నుండి, నవాబు దర్జాలు దిగుతున్నాయి. ఇ రాలనంత జనం—ఆర్టీసీ బస్సులు శారు కూడా—సెట్విన్ బస్సులు న్నాయి.

"ఆవ్ మేరే అమ్మా! ఆవ్ మే
ఆగయా దేఖో భయ్యా కాన్పూ
బచ్చోంకా సెండిల్ బడోంకా
పైరోంకా సజాహై రంజానీ

—అంటూ చెప్పుల్ని తాళాలుగా వరుసలు కలిపి వచ్చేవారిని వదు స్తున్న ఈ దుకాణాదారు–మెలిక చెప్పుల గ్యారంటీ యిస్తున్నాడు. వాటికీ, అంటగట్టబడే వాటికీ తేడా లేక పండుగ ఆత్రంలో బలవు ఆ పండక్కి ఈ పండక్కి రెం పెరిగిపోయిన రేట్లను అందుకోలే


# విశాఖపట్నం రేవు

* పరిశ్రమలకు అయస్కాంతం
* ప్రగతికి రాజమార్గం

## విశాఖపట్నం పోర్టు ట్రస్ట్

# నా అక్షరాలు

నగ్నముని

నా అక్షరాలు
గజ్జెల గుర్రాల్లా గంతులెయ్యవు
విదూషకుడి చేతల్లా వినోదింపజెయ్యవు
నా అక్షరాలు
కొండమించి తోసిన బండరాళ్ల లా దొర్లవు
మాయా ధ్వని ప్రకంపనలతో
సంభ్రమింపజెయ్యవు
క్షుద్రదేవతారాధన మంత్రోచ్చాటనల్తో
బలి వేదికపై జనుల శిరసులు వొంచవు
రాతకూ చేతకూ పొంతన లేని సంధి ప్రలాపన చెయ్యవు
నా అక్షరాలు
గుళ్లో గంటల్లా భక్తిని నినదించవు
ఫైరింజన్ గంటల్లా ప్రమాదాన్ని సూచిస్తాయి
నా అక్షరాలు
పుక్కిటి పురాణాల్లోంచి
బంధనాల ప్రపంచాల్లోంచి ఏరుకోను
జనం నాలికల మీంచి తీసుకుంటాను
నేను
అగ్నిపర్వతాల్ని
ఆరాధిస్తాను
భూకంపాల్ని
మేల్కొల్పుతాను
పిచ్చి ప్రభుత్వాల మీద
పిచ్చి సిద్ధాంతాల మీద
పిచ్చెక్కిన మెదళ్ల మీద
పిచ్చెక్కించే యీ వ్యవస్థ మీద
నా అక్షరాల అణ్వస్త్రాలు సంధిస్తాన
అణ్వస్త్రాలు నా అక్షరాలు
ప్రజలే నా అణ్వస్త్రాలు.

అల్లా!" అంటూ గుండెలు బాదుకుంటు న్నారు ఛోటే నవాబులు, వారి బీబీలు.

"యహాఁ తోహర్ చీజ్ బిక్తీ హై
బోలోగే బేగం క్యాక్యా ఖరీదోగే"

అంటూంది పరదా బీబీల్ని ఆకర్షిస్తు కాస్మటిక్ దుకాణం. బురఖా పిట్టలంటూ లెట్లు కొట్టే సీటుగాళ్ళు దరిదాపుల్లో పహారా చేస్తున్నారు. స్త్రీని మరింత అంగడిబొమ్మగా దిగజార్చే స్నోలు, పౌడర్లు, నేల్‌పాలిష్‌లు, లిప్‌స్టిక్‌లు, కాటుకలు, చెంపల చమ్కీ గులాబీ రంగులు, బాబీబొట్లు, రంగురంగుల బిందియాలు, పెన్సిళ్లు, సబ్బులు, సువాసనల రిబ్బన్లు, సవరాలు, సిగలోకి చెండ్లు, ... దెలు, అందాల ముక్కు పుడకలు, గోల్డు కవరింగు గాజులు, ఉంగరాలు, నెక్లెస్‌లు పూసల పేర్లు, ముత్యాల హారాలు, ఎంతటి వారినైనా రెచ్చగొడ్తున్నాయి. "అల్లా! కిత్నా ప్యారాహై" అంటూ కొనేస్తున్నారు. వయసు మళ్లిన వాళ్లూ యిక్కడ ఉవ్విళ్ళూరుతున్నారు. ఈ దుకాణం లోకి రాగానే ముదుసళ్ళకు మొదటి రాత్రి అలంకారం గుర్తుకొస్తుంది. వయసులో వున్న వారికి సొగసులు తెచ్చిపోతాయి కాని చచ్చేది పర్సుమోస్తున్న పోషకులే. ఇక్కడ చిత్త చాంచల్యం వేయివిధాలుగా విజృంభిస్తుంది. దాన్ని దుకాణదారు సొమ్ము చేసుకుంటాడు. ముప్పిరిగొన్న ముచ్చటలతో బయటపడతారు బేగంలు.

ఒకే కుటుంబంగా కలిసే వచ్చారు. కోర్కెల్లో చీలిపోయారు. నైలాన్ చీర కావాలని మొండికేసింది పడుచు పెళ్ళాం. తాహతులేని కిబ్లా కోపానికి వచ్చి "అబ్బా గారింటి కెళ్లి తెచ్చుకో" అన్నాడు. ఆ మాట వినగానే ముసలి భర్తను నల్ల షేర్వానీలో ... ల్లకాకిగా చూసి "మైమెకే చలీ జావూంగీ" అంటూ పరుగులంకించుకుంది. నోరు జారి పండుగ పూట కొత్త ఆపద తెచ్చిపెట్టు కున్నందుకు గాభరాపడి "తలాఖ్" అంటుం దేమోనని భయపడి తన షేర్వానీ కొస డాన్ని వాయిదా వేసుకొని బతిమిలాడి తెచ్చి "ఇజ్జత్" నిలబెట్టమని, కోరినచీరా కొన్నాడు అదనంగా ముత్యాల హారమూ తీసుకొని నష్ట పరిహారం చెల్లించాడు. పగమీదు తీ... గాక సమర్త కట్నాలంటే యివే కాబోలు వాళ్లగో భార్య భర్తలంటే ఏమనుకున్నారు

ప్రత్యేకమూ తెలియని పసి కందులు అదికావాలని యిది కావాలని కన్న వారిని వేధిస్తున్నారు. అప్పుడే లోకం లోకి వస్తున్న వయసున్న వారు వచ్చిన ఇంటి చిరు నామామ మరచిపోతున్నారు. ముసలి తనం మాత్రం అంగట్లో ప్రతిచోట గీత లెక్కవైవ చెల్లని రూపాయలా తిరుగుతింటూంది.

ఈ సారి లఖ్నవీ పైజమా కుర్తాల తోనే అందరి పండుగా గడిపేద్దామనుకున్నాడు ఒక వజీయాపాయాప్తా - కాని ఒకరుగబ్బర్ సింగ్ డ్రస్సు కావాలంటే మరొకరు జీనత్ అమాన్ జీన్స్ కావాలన్నారు. ఇలా డజను మంది కోర్కెలు తీర్చే శక్తి ఆ షేర్వానీకి లేదు. ఇప్పుడు దాని లోపల బనీను కూడా లేదు. ఉన్న జేబులో గొప్పలు ఏడొందలే వున్నాయి. ఎన్ని సార్లు చేతులు పెట్టినా వుండేవి. చేతి కందేవి ఏడొందలే. తాతల నాటి బీరువాల చాండినీ మంగాలు అమ్మితే మార్వాడీ వాడు అతి కష్టం మీధ అంత యిచ్చాడు. మక్కాకు పోయి పెద్ద కొడుకు పండుగ కోసం పంపుతానన్న డబ్బు యింకా పంపలేదు. చివరకు హతాశుడై మార్వాడీ వాడి మొఖం చూసి సకుటుంబంగా బజారున పడ్డాడు. కాని ఏం లాభం ? కుటుంబ నియం త్రణ చేయని ఇద్దరు బేగంల పెన్షను దారు భర్త ముఖం రంజాన్‌లో తెగే ఒంటె ముఖం కన్నా దీనంగా వుంది. అయినా నవ్వాబ్ వాజిదలీషాలా నడవ బోయాడు. కాని దావ్‌లా దూసుక వచ్చిన బండు గుద్దేశాడు. కింద పడ్డాడు. అందరూ "యా అల్లా !" అన్నారు. "రహంకర్ అరే మాలిక్" అని పెద్ద బేగం భర్తను లేవదీస్తింది. డ్యాష్ యిచ్చి పారిపోయిన వాణ్ణి రెండో బేగం తిడుతూ భర్త గుండెను రాయసాగింది. పిల్లలు "అబ్బాజాన్" అంటు ఏడ్వసాగారు. "క్యాహువా" అంటూ జనం పోగయ్యారు. "అరే అవ్!" అంటూ చితికిపోయిన నవాబును గుర్తించసాగారు. గుండె దడ మండి కోలుకున్న నవాబు యేమీ లేదని గుమిగూడిన వారిని పొమ్మన్నాడు, పిల్లలు, ముందుకు పోవద్దు లఖ్నవీకొస్తే చాలు అని కళ్ళు తుడిచే ప్రయత్నం చేశారు. "యా పర్వర్దిగర్ !" అంటూ కుటుంబం మెల్లగా వెనక్కి నడిచింది.

కొత్త కపాయీల అంగళ్లో బాల్యానికి బుద్ధులు తీరవు. వయసుకు సరదాలుండవు, వృద్ధాప్యానికి గౌరవం మిగలదు. ఆ కుటుంబ పోషను ఇంకా వెంబడించి చూడ లేక పాలిన పనివాళ్ళను ఓదార్చలేక చప్పుడు కాకుండా రోధిస్తున్న తల్లుల్ని సముదా యించలేక. ఆకాశంకేసి చూస్తూ మృత్యు భిక్షను వేడుకుంటున్న ముసలి తండ్రికి ధైర్యం చెప్పలేక ముఖం చెల్లని వాడిలా పక్కకి నడిచాను.

పోర్సలీన్ దుకాణం మర్నాటి పాయసం వడ్డన వుపయోగంకోసం దస్తర్ ఖానాలా అలంకరించివుంది. కటోరాలు చెంబాలు వడ్డనకు సిద్ధంగా వున్నాయి, అంగట్లో అన్నీ వున్నాయి. శని వున్న అల్లుళ్ళే విసుక్కోయి చూస్తున్నారు. అలాగే వెండి దుకాణం మెరుస్తూంది. పక్కన ప్లాస్టిక్ దుకాణం గృహాలంకరణ సరంజామాను రెచ్చగొట్టేలా అమర్చింది.

షీర్ ఖుర్మా పాయసానికి కావల్సిన సేమ్యాలు రాసులుగా వున్నాయి, పలుకులు, సుగంధద్రవ్యాలు. గరంమసాలా, రవ్వా, మైదా కొబ్బరి, యాలకులు, లవంగాలు, మొత్తం యాభై రూపాయిల సామగ్రి కొంటేనే ఒక కిలో చక్కెర బ్లాకులో ఇస్తా నంటున్నాడు దుకాణదారు బహిరంగంగా.

ఇంతటి మహమ్మారిలో మేమూ బత కాలి కదా అన్నట్లు తిరుగాడే కుర్రాళ్ళు పైజామా నాడాల్ని, తలపిన్నుల్ని, కాంటాల్ని, గుండీల్ని, నమాజు టోపీల్ని, ఓణీల్ని బాబా సూట్లని, పిల్లో కవర్లని, గ్రీటింగు కార్డులనీ, యింటి పరదాలని, పాన్‌సుపారీ, యిలాయిచీ, లవంగాలనీ, సిగరెట్లనీ చివ రకు డాంబరు గోలీలనీ, మోయగలిగిన సమస్త పదార్థాలనీ అరుస్తూ అమ్ముతున్నారు పోయిన చోటల్లా కనబడుతున్నారు. ఇందు లో జెస్పూరి దువ్వెన్ల వాడు ఆకర్షణీయంగా వున్నాడు. మరొకడు లఖ్నవీ నవాబులా వేషం కట్టి కుర్తా పైజామాలను అమ్ముతు న్నాడు.

సెకండ్‌హ్యాండ్ ప్యాంట్లు షర్టులున్న చోట జనం బాగా వున్నారు. దాని పక్కే ఒక ఇస్త్రీ దుకాణం జోరుగా పని చేస్తూంది. కొందరు పంపు కింద బట్టలుతుక్కుంటు న్నారు. ఉతికిన వాటిని రిక్షాల మీద ఆర వేసుకుంటున్నారు.

మర్నాడు తాజాగా కనపడాలని బట్టలు వేలాడదీసి చాపలు పరచి క్షవరాలు చేస్తున్న మంగలి వారి ముందు కూచుంటున్నారు పని తీరిన కష్ట జీవులు. బజారు గొరిగింది చాలదన్నట్లు మంగలి వాడు పని తనం చూపిస్తున్నాడు. కొందరు క్షవరాలు కాగానే బజారు నల్లా కింద ఏడాది మురికి పడిన గొడ్డూ సబ్బు ముక్కల్ని అడుక్కుంటూ రాసుకొని, గీసుకొని స్నానం చేస్తున్నారు. అక్కడే పాత చెప్పులు కుట్టించుకుంటు న్నారు-బూట్లకు పాలిష్ పెట్టించుకొంటు న్నారు.

దీని కల్లంత దూరాన విచిత్రంచూశాను. చిరిగిన పాత నోట్లను తీసుకొని సగం డబ్బులిస్తున్నారు ఆసాములు. రాగి, ఇత్తడి. వెండి పాత్ర సామగ్రిని తీసుకొని సగానికి సగం డబ్బు చెల్లిస్తున్నారు. ఎక్కువగా అలా అమ్ముతున్న వారు చితికిన సంసా రాల వాళ్ళు, పాన్‌దాన్లు, బగల్‌దాన్లూ అమ్మి పండుగ ఖరీదీల కోసం పరుగులు తీస్తు న్నారు. ఈ ధంధాచేస్తూన్న ఆసాములెవరను కున్నారు ? కాబూలీ పఠాన్లు, మార్వాడీ సేట్లు, సద్దార్ సింగ్‌లు. ఈ సంచార సాహు కార్లు పెద్దోల రిజాన్ని యిలా సార్థకం చేసి పండుగను,అమ్మబోతే అడివిగానూకొనబోతే కొరివిగానూ మార్చేశారు.

ఈ జీవన కబేళాలోకి లారీలు దూసుకు వచ్చాయి, పాల మోటర్లనుకొని పరుగులు తీస్తే మర్నాటి పండుగ కోసం మేకలు మేమే అంటు వధశాలకు పోతున్నాయి. మేకలే తెగుతాయి కాని గర్జించే పులులు తెగవన్న సంగతి బజారులో తెగుతూన్న మంద భాగ్యులకేం తెలుసు. వారూ మేమే అంటూ కొనుగోళ్ళకు బలి అవుతున్నారు.

దిక్కు తోచకుండా చేసుంది బజారు. కొనాల్సింది మరిసుంది. కొనకూడందికొనేట్లు చేసుంది. చివరకు నిలువునా దోచి ఇంటికి చెత్తలా పంపుతుంది. పెళ్లి బట్టలన్న వాడికి చావు బట్టలు దొరికేలా చూసుంది.

కన్స్యూమర్ సొసైటీలో సేల్స్‌మన్‌షిప్ చాల అద్భుతమైన మృత్యు వ్యాపారం. దానికి బాగా బలయ్యేది మధ్య తరగతి భేషజం వాళ్ళు.

మతాన్ని సత్యాన్వేషణగా కాకుండా తాత్వీక చింతన చేయకుండా కేవలం కర్మ కాండగానే భావించే వారు గతం నుండి బయటపడలేదు. వర్తమానాన్ని బద్దలు కొట్టలేరు. భవిష్యత్తును విప్లవాత్మకంగా

మలుచుకోలేరు. కారణం : జీవితాన్ని వర ప్రసాదంగానో లేక శాపగ్రస్త వికారం గానో స్వీకరిస్తారు. గమ్యాన్ని ప్రగతి శీలంగానూ మార్చుకోలేరు. చివరకు ఆటు పోట్లకు తట్టుకోలేక జీవితపు వరదల్లో కళేబ రాలుగా తేలాడుతారు.

సమాజం మీద కొనసాగుతూన్న గతపు పట్టే పతం, ఈ పట్టులోంచి జనాన్ని తప్పించాలంటే మతానికి మూల కారణ మైన శ్రమ దోపిడీ మీద యుద్ధం ప్రకటిం చాలి. వర్గ పోరాటాల పరిధిలోకి ప్రజలు వచ్చేటట్లు చూడాలి. దైనందిన సమస్య ల్లోంచి దిక్సూచిని రూపొందించాలి. దీనికి తగిన విజ్ఞత, బాధ్యత, నిర్మాణం, వినోదం, సమన్వయం కావాలి. ఏ మాత్రం తొందర పడ్డా శత్రువుకే బలం చేకూరుతుంది.

ఇలా ఆలోచిస్తూ రోడ్డు మీది చాయి ఖానాలో "పౌనా" తాగాను. అమాంతంగా షేర్‌షాయరీ వినిపించసాగితే అటు నడిచాను.

రకరకాల పూలనీ, వసంత ఋతువునీ నదీ తీరాల్నీ సాయంత్రాల్నీ ప్రియా ప్రియుల సమాగమాల్నీ ఏకాంత సేవల్నీ, జనన మరణాల కతీతమైన ప్రేమ తత్వాన్ని, సూఫీభావాల్నీ, ఉమర్ ఖయ్యాం రుబాయీల్నీ ప్రణయ కవుల కవితా సౌంద ర్యాల్నీ పేర్కొంటూ చాల నాజూకుగా ఒకడు అత్తరు అమ్ముతున్నాడు. వాడి ధారణ శక్తికి ఆదిరిపోయాను. ఉర్దూ శబ్దాల సౌకుమార్యానికి విలబడి పోయాను. నవ్వాబ్ వాజిదలీషా నుండి సాలార్జంగ్



దాకా, లైలా నుండి షకీల బానూ భూపాలీ దాకా. నూర్జహాన్ నుండి పాకీజా దాకా, క్లియోపాట్రా నుండి క్రిస్టీన్ కీలర్ దాకా, కబుర్లు చెబుతూ అత్తరు ...డియల్ని వివరించాడు. కవిత్వానికి అ...ు సాహేబుగా కొత్త రూపు యిచ్చాడు. ...ర్వానీ దుర్వాసనలు. జుమ్మకు జుమ్మ ...్నానాలూ ఎగబడి అత్తరు కొంటున్నాం.

ఇంతలో ఒక రిక్షా...ంచి భారీబేగం దిగింది. పది పేర్లు చెప్పి అత్తరు సాహేబునే మాట్లాకుండా చేసి... సీసాల్ని పరీక్షించి చూసి నిర్లక్ష్యంగా పక్కకు పెట్టసాగింది.

రిక్షావాడు అక్కడేనిలబడిపోయిఆమాసం సంపాదించిన సొమ్మును పండుగ బడ్జెట్టుగా బైటికి తీసి మూట... కట్టసాగాడు. భార్యకు చీర కొనలేనని, ...కెట్టు చాలు అని తనకు కూడా పైజామా ...దనుకొని లుంగీ బనీను సరిపోతుందని ...డ్డకు మాత్రం రేష్మి షల్వార్ కుర్తా, పైజామా కొనాలని కొడుక్కు నిక్కరు, ష... తీసుకోవాలని నిశ్చయించుకున్నాడు. ఆయా అంచనాల వారీగా మాటలు గట్టి రిక్షా పెద్ద సీటు కింద రొక్కాన్ని భద్రపరిచాడు. కొడుకునుఅలియా స్కూల్లో చదివించ లేక పోతున్నందుకు మరో సారి అనుకొని వాపోతున్నాడు. రిక్షా హ్యాండిల్‌కు వేలాడుతూన్న రెగ్జిన్ సంచి తీసి ఆ నాటిలోటు బడ్జెటును చూసుకొని, ఆ సవారితో అద్దె సరిపోతుందని భావించి యింకా బేగం సాహెబా రాలేదని గుంపులోకి తొంగి చూసాడు. ఆ వ్యవధిలోనే ఆటో వాడు వచ్చి రిక్షాను గుద్దేశాడు. చిల్లర పైసలు వేలాడుతూన్న హ్యాండిల్ సంచి లోంచి కిందపడి చెల్లాచెదరయ్యాయి. "యా అల్లా" అంటూ రిక్షా వాడు పెద బొబ్బలు పెట్టాడు. జనం ఒక్క సారిగా గుమికూడింది. జవాన్‌లు వచ్చి "చలో ఠాణాకు" అని ఆటో వాణ్ని, రిక్షా వాణ్ని పట్టుకున్నారు. భేదమల్లా ఆటో వాడి రెక్క పట్టుకుంటే రిక్షా వాడి చిలవుల బనీను పట్టు కొని మరింత చించాడు. రిక్షా వాడిదే మాత్రం తప్పులేదని నేను వాదించి విడిపించాను. అందరూ గుమికూడి "జానే దోభై" అన్నారు. అలా రిక్షా వాడు బైటపడ్డాడు. కింద పడ్డ డబ్బుల్ని ఏరుకున్నాడు. నేనూ సాయపడ్డాను. ఆటో వాణ్ని వదిలేశారు. కారణం ఆ ఆటో అమీన్ సాబుకు చెందినదట. అలా కథ కంచికి పోయింది. బేగం పది సీసాలుకొని వచ్చి రిక్షాలో కూచింది. వంగిన చక్రాన్ని సరిచేసి మెల్లగా తోసుకెళ్ళాడు రిక్షా వాడు, తనని తాను తిట్టుకో సాగాడు. బేగం నష్ట పరిహారం తాను చెల్లిస్తానని చెప్పింది


ఆ పక్కనే వున్న దుకాణంలో యీ గొడవ తర్వాత రికార్డు డాన్సు వేశారు. ఒక కుర్రాడు పాకీజా వేషంలో ఆడుతున్నాడు.

ఇన్హీ లోగోనే, ఇన్హీ లోగోనే
లేలే నా దు పట్టమోరా"

ఆ కుర్రాడు బుగ్గ చెంపలతో బాగా డాన్సు చేసున్నందుకు కొందరు పోయి వాడి నోట్లో రూపాయి నోట్లను పెట్టారు. ఇంతకూ పెట్టింది ఎవరో కాదు. జనం గుంపులోంచి వచ్చినట్లుగా నటించిన వాడు ఆ దుకాణం దారు. వాడు యీ టక్కులతో కేవలం ఓణీల్నే చాల పెద్ద ఎత్తున అమ్ముతున్నాడు.

వికృత సమాజానికి ప్రతి రూపంగా తయారైన జీవితం పేలికలు పేలికలుగా చీలినట్లు, సాంఘిక దౌష్ట్యానికి ఓడినట్లు ఓణీలు ఆ దుకాణం తోరణాలకు గాలికి ఎగురుతూ వేలాడుతున్నాయి.

ఇందాకటి మంచీ పరాకులో వున్న



నేను ఎవరో వెనక చొక్కా లాగి పిలుస్తున్నా గమనించలేదు. ఏమిటా అని వెను తిరిగాను.

ముద్దులు మూట గట్టిన పాప — తెల్లని ముఖం — పెద్ద కళ్ళు ముఖాన రాలే వెంట్రుకల్ని చెవుల మీదికి లాక్కొంటున్న చిన్నారి చేతులు—చాల ఆకర్షణీయంగా వున్నాయి: ఆ పాప నేను వెను తిరిగి చూడగానే తన పెదాల్ని తానే చూపుడు వేలుతో మూసి చప్పుడు చేయకుండా రమ్మని ఎడం చేయితో చందమామను పిలిచినట్లు పిలిచింది. ఎందుకన్నట్లు నేను చేతుల్ని ఆడిస్తే "ఏం భయం లేదు. నా భారం — రా" అని కళ్ళు మూసి మరీ విశాలంగా తెరచి రమ్మని సైగ చేసింది. బోధపడక ఆగి పోయిన నన్ను చేయి పట్టుకొని "ఏం మనిషివయ్యా భయపడతావు, చెట్టంత వుండి ఏం లాభం!" అన్నట్లు చేతులు మీది నుండి కిందికి ఆడించి లాగుకొని పోయింది.

ఆ పాప రూపానికి చురుకుదనానికి బాగా ఆకర్షింపబడ్డ నేను కాదనలేక వెంబడించి పోసాగాను. బంగారు తీగలా మెరుస్తూన్న పాప అడ్డు వస్తూన్న జనాన్ని తప్పిస్తూ నన్ను చాల మెలకువగా తీసుకపోసాగింది—ఇందాక జనంలో ఎన్నోసార్లు దారి చేసుకోలేక చాలసార్లు చాల చోట్ల నిలబడిపోయాను కాని పాప యింత తెలివిగా యింత జనంలో చోటు చేసుకొని తాను పోవడమే గాక నన్నూ తీసుకుపోవడాన్ని చూసి చాల మెచ్చుకున్నాను.

వీధులు దాటించి సందులు, గొందులు నడిపించి చీకట్లు మాత్రమే ముసిరి వున్న ఇంటి ముందు పాప నిలిచింది. తలుపు తెరచుకుంది. లోన ప్రవేశించాను. పాప తలుపేసి లోనికి పోయింది,

కొవ్వొత్తి పక్కన మెట్లకింద నిలుచున్నట్లు మాట్లాడ సాగింది. "అయియే తశ్రీఫ్ లాయియే"—మిద్దె అదరానికిలయకు శృతికుదిరినట్లు నడిచి పైకి వెళ్ళేను—

గదిలోకి నడిచాక ఆ కంఠం గూట్లో దీపం భద్రపరచి నాకో పాతకుర్చీ చూపింది. చేతులతో శుభ్రపరిచి కూచోమంది. కొవ్వొత్తి వెలుగులో గదినంతా కలయజూశాను.

స్వగతాల్ని జీర్ణించుకున్న శిలాల్లా గది గోడలు పరాధీనంగా నిలుచున్నాయి. పై కప్పు దీనంగా పగుళ్ళబారి శరణాగతి కోరుతూంది. నేల కన్నీటిని భరించిన వేడిమిలా దుబ్బదుబ్బగా వుంది.

ఇంకొకటి కంఠాన్ని చూశాను. ఆమె ఎదురుగా బల్లమీద కూచొనివుంది. తెల్లని పాలిన ముఖం ఓటమి పతాకలా వుంది. అలసిన చూపులు కూలినకోటల్లా వున్నాయి. చీలిన పాపటి చెల్లాచెదరై ఏ దివ్యరాజ్యానికో దారి తీసేట్టుగా వుంది—నల్లని నారచీరలో ఆమె సంతాపచిహ్నంగా నాముందు కూచునివుంది.

"పాప ఏది?"

"మీరు తెలుగువాళ్ళా?" అని స్వచ్ఛమైన ఉచ్చారణ.

"నా ప్రశ్నకు జవాబు రాలేదు"?

"కింద ఉండిపోయినట్లు చూశారు మీరు!" అవును నిజమే అనుకున్నాను.

"పాప పేరేమిటి!"

"నసీం—పొద్దుటి గాలి అని దానిఅర్థం—" ఆ పేరుకు సంతోషించాను.

ఇంకా ఏమడగాలో తోచక కిటికీలోంచి బయటికి చూశాను. సముద్రపు హోరులా బజారు వెలుగు పైకి లేచి ఆకాశంలో కలిసిపోతూంది.

"బజారంతా వెలుగుగానే వుందే? కరెంటు పోయిందా?"

ఆ వెలుగు ఇక్కడెలా వుంటుంది? అక్కడ వెలుగంటే ఇక్కడ చీకటి"

"బహుశా ఇటు లైను పోయింది కాబోలు"

"నహీం జనాబ్! బిల్లు కట్టలేదు—కోసేశారు"

ఆమె కంఠం పెరిగేసరికి మరోసారి గదినంతా పరిశీలించాను—ఇప్పుడు గోడలు సాక్షులుగా నిలుచున్నాయి—పైకప్పు పైబడేటట్లుగా వుంది—నేల స్మశానంలా వుంది—గది సంస్కారాన్ని కోరుతూంది.

"బురా లగా! మాఫ్ కీజియే"

"నహీం—వాస్తవాన్ని చూడడంలో ఆలస్యం జరిగింది"

"అయితే ఇంకా ఆలస్యం ఎందుకు? పూర్తిగా చూడండి"

—నిజం ఇంత తొందరగా ఈవిధంగా ముందుకొస్తుందనుకోలేదు. అది నగ్నసత్యమైంది—తొందరపెట్టసాగింది. కార్యకారణ సంబంధం అర్థమయింది.

"నేను ఆరకమైన మనిషిని కాను—ఏ రకమైన దోపిడీని సహించను"

"అయితే రేపు పండుగ లేదన్నమాట! ఇంకో రోజా పెరిగింది!!" దీర్ఘ నిశ్వాసం

—ఆ మాటలు వినేసరికి లేచినవాణ్ణి కూలబడిపోయాను—నాముందు పీటమీద వాలి వున్న ఆమె తెల్లని శరీరం బజారు సరుకై భావోద్వేగాల్ని కోల్పోయింది—ఆకర్షించే ఆమె నేత్రాలు స్వగతాల్ని మింగి ప్రకాశాన్ని వారిస్తున్నాయి. ఆలోచనల్ని రేకెత్తించే ఆమె విశాలమైన ఫాలం శేష ప్రశ్నలా మిగిలింది. సహజంగా వుండే ఎత్తు పల్లాలు దోపిడీ సమాజపు దౌష్ట్యానికి పాడుబడి అర్థం లేకుండా పోయాయి. ఆమెకు కపోలాలు లేవు. కబరీభరాలు లేవు. కండలు లేవు. కండ చక్కెరలాంటి కోర్కెలు కనిపించవు—కవ్వింపులూ లేవు. కవి సమయాలూ పనికి రావు—ఆమె శిథిలాలయంగా వుంది. శాపగ్రస్త స్వరూపంలా నేల మీదికి నెట్టివేయబడినట్లువుంది. ఇది వరకో విగ్రహం యిక్కడ వుండేదన్న ఆన వాళ్ళు మాత్రం ఆమెలో కనిపిస్తున్నాయి. ఆమె నోరు నొక్కిన మూగ వేదనలా ఊపిరి బిగపట్టివుంది.

నా మాటలకు ఆమె మూటముల్లె సర్దుకున్నట్లు నిముషంలో గుడ్డలు వేసుకుంది. చింపుల్ని సవరించుకొని నా అక్కరకురాని తనం ముందు ప్రశ్న చిహ్నంలా కూచొని దిక్కులు చూస్తూంది. అవమానపడినట్లు కష్టం వృథా అయినట్లు బాధపడుతూంది. తెల్లని కళ్ళల్లో నల్లని కనుపాపలు సిలువ మీది జీసెస్‌లా వేలాడుతూ విముక్తి మార్గం చూపమంటున్నాయి.

"ఇలా చేసి పండుగ చేసుకునే బదులు మానుకోవడం మంచిది కాదా?"

"నిజమే. పాప — గొంతు లేని తంత్రి—పీడిస్తున్న సంప్రదాయం".

పాప అనగానే ముందు కాళ్ళకు బంధం వేసినట్టయింది. ఆ రోజే అందిన రచనా పారితోషికాన్ని తీసి ఆమె చేతుల్లోపెట్టాను.

"ఈ వందతో పండుగ చేసుకోండి. వెళ్తాను—"

"ఉండండి. మా యింటికి పండుగలా వచ్చారు. కనీసం మా పాప పండుగ సంతోషంలో కొంత భాగం కండి"

అంటూ లేచి — "అబ్బా జానీ" అని

పిలిచి కిందికి పోయింది. తర్వాత బజారుకు పంపింది. ఈయడానికి ఓరేమీ లేదన్నట్లు గ్లాసెడు చల్లని కూజా నీళ్ళు యిచ్చింది. తాగితే యాలకుల రుచి రానే వచ్చింది. అంతటి ఆర్ద్రమైన షర్బత్తు ఎప్పుడూ తాగలేదు.

"మీరు ముగ్గురేనా మరెవరూ లేరా?"

"ఏం చెప్పమంటారు? కొన్ని విజాలు ఆధారాలు లేక అబద్ధాలుగా మిగిలిపోతాయి. అవే చేదు నిజాలవుతాయి."

"వేదాంతం అర్థం కాలేదు!"

"ఏం చెప్పమంటారు? ఈ మాట నాకు ఊత పదమే కాదు టైటిల్ కూడా"

"ఇంత వేదాంతంతో వుండే మీరు నన్నెలా పిలిపించగలిగారు?"

"రేవటి పండుగకోసం బజారు వేటకు వచ్చాము. మమ్మల్ని చూశాము - పరదాలో వెంబడించాము-రిక్షా వాళ్ళ విషయంలో మీరు తగువు పడింది గమనించాను. మంచి వారని ధృఢపడి పిల్లను పంపి రప్పించాను. తోలిప నాటకం ఆడాను"

"రోజూ ఇలాటి నాటకాలే ఆడతారా?"

"తిండి సమస్య తీరనప్పుడల్లా యేదో నాటకం తప్పదు. బిడ్డ బేరం తెస్తుంది తల్లికి; తండ్రి కాపలా కాస్తాడు. ఇలా మా అనుబంధాలు పాప సంబంధాలుగా స్థిరపడ్డాయి."

"మంచివాడని భావించి చెడ్డ పనుల కెందుకు రప్పించారు?"

"అవసరం మంచి చెడూ చూడదు. బజారు దృష్ట్యా మంచికి రెండే రెండు ప్రయోజనా లుంటాయి. ఒకటి వస్తువు నాణ్యత - రెండు ధరలో గిట్టుబాటు. మీరు ఆరోగ్యంగా వున్నారు నాణ్యతగా భావించాను. బాగా కనిపిస్తున్నారు ధర దొరుకుతుందనుకున్నాను. ముఖ్యంగా మీ జాలి గుండె చూశాక పశువులా ప్రవర్తించరని తలచాను. నా ఊహ సరైందనిపించింది."

"ఊహ వాస్తవానికి భిన్నంగా తేలింది కదా!"

"నా ఊహ మరింత మంచి ఫలితాన్ని చ్చింది నాణ్యతా వుంది-ధరా [illegible]ది- శ్రమా పోయింది-మీరు భరిస్తారు"

"ఇంత బాగా తెలిసిన స[illegible]సలు మరేదైనా చేసి బతకొచ్చుకదా?"

"చేయలేదనుకుంటున్నారా? [illegible]లీజా బతుకు బతకాలని సరదానా? పద[illegible]ట్లో పడ్డాను-కలసిరాక కాలంతో సరే అ[illegible]ను."

"అంటే-"

"చెబితా వింటురుగాని-ఎలాగూ పండక్కి మిగిలింది కొన్ని గంటలే"

"ఇంతలో కింద చప్పుడైంది ఆమె కిందికి వెళ్ళి చెంబూ, ప్లాస్టిక్ [illegible]లూ తెచ్చింది-చాయ్ గ్లాసుల్లో పోసి [illegible] నా కిచ్చింది. నేను తాగడానికి చాలసే[illegible]పట్టింది. తాను క్షణంలో అంతటి వేడి టీని [illegible]ది. ఎంత ఆకలిగా వుందో ఏమో! చె[illegible]గానూ.

ఆమె స్వగతాన్ని ప్రకాశంలో[illegible]ంది, గది ఊకొడుతున్నట్టుంది. ఇన్నా[illegible] ధలనీ కవిత్వాలనీ రాశానేకాని ఇప్పు[illegible] నిజమే


# ANDHRA PRADESH MAKING STRIDES ON THE INDUSTRIAL FRONT

We at Andhra Pradesh State Financial Corporation are committed to the task of industrialisation of the state. We have so far promoted 7988 units to the tune of more than Rs. 140.00 Crores.

Think of industrial venture and we will take care of the financial requirements. We have special schemes to help you better.

- Concessional interest rates for units to be set up in backward areas.
- Special Schemes for technocrats.
- Attractive facilities for ancillary units.

We finance for land, building and machinery, Foreign Exchange loans too, for import of capital goods.

For details please contact your nearest branch at Hyderabad, Kurnool, Tirupati, Vijayawada, Visakhapatnam, Guntur, Anantapur, Rajahmundry, Nizamabad, Warangal, Khammam and Nellore or write to the :

MANAGING DIRECTOR
ANDHRA PRADESH STATE FINANCIAL CORPORATION
5-9-194, Chirag Ali Lane, Hyderabad-500 001.

APSFC advancing Andhra Pradesh Industrially.

కథగా ఎదురై శేషప్రశ్నలా నిలిచివున్న సంక్షోభంలో పడ్డ కథకుడిలా పక్కలు చూస్తున్నాను-ఆమె చూపు నిలిపింది. ఆ వెలుగులోంచి గతం రక్తప్రవాహంలా రా సాగింది. చలించిన జీవితముందు అణువు నయ్యాను. ఆమె అన్నీ చూసిన జీవితంలో మాట్లాడసాగింది.

"-నిజాం నవాబు ఎందరినో పెంచాడు. అందులో చాలమంది ఎప్పుడు ఎవరికి పుట్టారో ఎవరికీ తెలియదు-వారికి వేళకు తిండి దొరికేది-హవేలీలో ఏ పనిపాటా లేకుండా తిరిగేవారు-వారిని ఖానాజాతులం అంటారు. వారిలో మా నాన్న ఓ అనామకుడు.

జనానాలో పనిమనిషిగాచేరిన మా అమ్మ తెలుగుమనిషి చిన్నప్పుడేఅందరూగతించి పోయారట చురుకైన మనిషి కాబట్టి లాగో హవేలీ చేరింది. ఖవాలీలు పాడే మా నాన్న ఎదుటపడింది. ఇద్దరూ నికా చేసుకున్నారు-

గాలికి తిరిగే మా నాన్నను ఓ మనిషిని చేయడానికి పడరాని పాట్లు పడింది. వాళ్ళ, వీళ్ళ కాళ్ళు పట్టి బేగం మెహర్బానీ సంపాదించి ఈ ఇల్లు చిక్కించుకుంది. అప్పటికే పోలీసు యాక్షనైంది. నవాబు రాజ్యం పోయింది. ఎందుకూ పనికి రాని మా నాన్న ఏం చేయాలో తోచక పాత నవాబుల మెహర్బానీల కోసం తిరిగే వాడు. ఒకటి అర ఖవాలీ ప్రోగ్రాములు దొరికేవి. ముజ్రాల కాలం పోయింది. ఖవాలీలు పనికి రాని వయ్యాయి. అందులోనూ మా నాన్న పెద్ద పాటకాడు కాదు. దగ్గు దమ్ములో పడి అందుకూ పనికి రాకుండా పోయారు. నవాబుల ఇళ్ళల్లో పనిమనిషిగా పచ్చి వెచ్చి సంపాదించుక వచ్చేది అమ్మ.

అప్పుడే నేను రంజాన్ పండుగ నాడు పుట్టాను, అమ్మ రంజానీ అని పిలిచేది. ఆ పేరే స్థిరపడింది. తర్వాత నలుగురు బడికి పోయేది చూసి తాను చాకిరి చేసే నవాబుల్ని బతిమిలాడి నన్నూ ఏ ఖర్చూ లేని తెలుగు మీడియంలో వేసింది. అక్కడే మెట్రిక్ దాకా చదివాను, గోలకొండ, మిజాన్ పత్రికలు తప్పక చదివే దాన్ని, దొరికిన పుస్తకం వదిలే దాన్ని కాను. అడవి బాపిరాజు పుస్తకాలు చాల చదివాను. "తుఫాను" నవల బాగా నచ్చింది. అలాగే శరత్‌బాబు నవలలు చదివాను. ఆయన మాలాంటి బతుకుల పట్ల కొంత జాలి కలిగేట్లు చేశారు. ఈ పుస్తకాల్నీ ఓ రెడ్డి సాబ్ ఇంట్లోంచి తెచ్చి యిచ్చేది అమ్మ.

కాని బడి చదువు వానాకాలపు చదువైంది. నాన్నకు గొంతులో పుండైంది. ఉమ్మి కూడా మింగే వాడు కాదు. దానికి బెంగపడ్డ మా అమ్మ పక్షవాతంతోమంచాన పడింది. హకీం సాబుల మందులు నయం చేయలేక పోయాయి. చార్మినార్ దవాఖాలో అమ్మ పోయింది. నాయినకు క్యాన్సరు దవఖానాలో ఆపరేషన్ చేసి గొంతు తీసేశారు. లోపల పైపు పెట్టారు. ఇప్పుడు మాట రాదు. తినలేడు. చాల బాధగా వుంటాడు. బీడీలతోనే కాలం గడుపుతానంటాడు. గొట్టం మరిచిపోయాక నాన్న అదోలా వుండిపోయాడు.

నేను చిన్నప్పుడే వాళ్ళ వీళ్ళను చూసి నేర్చుకున్న ఎంబ్రాయడరీ అన్నం పెట్ట సాగింది. అమ్మ పోయాక చీరల మీద నగిషీలు కుడుతూ ముగ్గురి పొట్ట సంగతి చూసే దాన్ని. మార్వాడీ సేట్ దుకాణంలో రకరకాల పువ్వుల్ని చమ్కీలతో చీరల మీద కుట్టడంలో పేరుపడ్డాను. రోజుకు ఇరవై దాకా సంపాదించేదాన్ని.

దీపావళి పండుగ రోజులు-చీరల ఆర్డర్లు చాలా వచ్చాయి. చాలా కష్టపడి పనిచేశాను. ఎక్కువ సంపాదించినదాంతో ఇటు కుట్టుమిషను అటు మెట్రిక్ సర్టిఫికెటూ సంపాదించాలనుకున్నాను-రాత్రి ఎంత అయ్యిందీ చూసుకోలేదు. నెమలి చిత్రాలు ఒక నైలెక్స్ చీరమీద కుట్టడంలో చాల పొద్దుపోయింది. పూర్తిచేసి కూలిపైసలకోసం సేటుదగ్గరికి పోయాను. ఇంకేం? పై బడి పాడుచేశాడు-ఎంత మొత్తుకున్నా లాభం లేకపోయింది. పనివాళ్ళందరు వెళ్ళిపోయారు. తలుపులు వేసివున్నాయి. అలా అవకాశం చేజిక్కించుకున్న సేటు కూలిడబ్బులతోపాటు పాడు చేసిన రేటూ చెల్లించాడు-అలా ఇంటికి వచ్చిన నేను ఇదేగదిలో కుమిలి కుమిలి ఏడ్చాను, మా గతంద్రి లేకుంటే చచ్చే దాన్నే-అనాథగా చెడిన నేను చెడకుండా బతకడానికి మళ్ళీ బతుకు మొదలుపెట్టాను. కాని ఆనాడే నా జీవితం విరిగిపోయింది.

కుట్టుమిషను కొనేవరికి అప్పులవాళ్ళు వచ్చి దాన్ని తీసుకపోయారు. అమ్మ చేసినట్లు నవాబుల ఇళ్ళల్లో చౌకాబాసన్ పని చేసి బతుక ప్రయత్నించాను. అక్కడా నా రూపం నా శత్రువైంది. నా వయసు నన్ను సర్వనాశనం చేసింది-చెడంది బతకడం కష్టమైంది.

ఆ తర్వాత అతికష్టంమీద ఒక జనానా దవాఖానాలో రోగుల మలమూత్రాలు పట్టే పని దొరికింది. చదువు వచ్చుకాబట్టి డక్టర్లలో నాలుకలా మెదిలాను. నర్సు ట్రేనింగు చేయిస్తామన్నారు-మెట్రిక్‌పూర్తి చేయమన్నారు.

ఈలోగా ఎవడో మా నాన్నకు ఆశలు కల్పించాడు-డబ్బులు ఇచ్చాడు-నన్ను అరవై ఏళ్ళ షేక్‌కు అంటగట్టేట్లు చూశాడు-డబ్బు ముఖం చూసేసరికి నాన్నకు మతిపోయింది. చిత్రవధల జీవితం అనుభవించిన నాకు బుద్ధి పనిచేయలేదు. మలమూత్రాలు పట్టే పనితో రోతపుట్టింది. చివరకు పెళ్లికూతురు నయ్యాను. నెలరోజులూ కడుపునిండా తిన్నాను. కాని షేక్ కంటినిండా నిద్ర పోనీయలేదు-పశుకామంతో శరీరాన్ని నమిలి మింగేవాడు - వాడిది కామప్రవృత్తేకాని ప్రేమకాదని తెలియడానికి చాలకాలం పట లేదు.

బొంబాయిలో క్రూరంగా కసితీరా అనుభవించిన షేక్, వాళ్ళ దేశంనుండి సర్కారీ కాగితాలు రావాలి అన్నాడు-రాలేదని చెప్పి తెస్తానని నన్ను హైద్రాబాద్ పొమ్మని నెల్లాళ్ళలో వచ్చి తీసుకెళ్తానన్నాడు. పిచ్చి దానిలా వచ్చేశాను. అలా నాలా, ఆదేరైల్లో వచ్చినవారిసంఖ్య వందకు మించివుందని తెలిసింది-కొందరక్కడే రోడ్లుపట్టారట.

ఇక్కడికి రాగానే నా కథ మొదటికి వచ్చింది. అదనంగా కడుపుతో కూడా వున్నాను. ఆ గర్భం సేట్ వల్ల కలిగిందీ, నవాబుల వల్ల వచ్చిందీ, లేక జనానా ఆసుపత్రిలో చౌకీదార్ వల్ల అయిందో ఈ నాటికీ తేల్చుకోలేక పోయాను. రాజీ చేసుకుందామని ప్రయత్నించి విఫలమయ్యాను. షేక్ యిచ్చిన డబ్బుతో మక్కా యాత్రకు పోదామనుకున్నాడట నాన్న. తీరా ఆ డబ్బు నేను వచ్చాక తిండికీ, కామ్పుకూ, ఆ తర్వాత నా రోగానికీ సరిపోలేదు - ఇల్లు

ఆకట్టు పెట్టక తప్ప లేదు. నేను ఏడాది తర్వాతే మంచం మీద నుంచి లేచాను.

ఏం చేద్దామన్నా : ఖ పోదామన్నా చంటి పిల్ల అడ్డం. దగ్గు, ద ఖ్ఖల నాన్న సవరించ లేదు. తెలిసిన వాళ్ళ గ్గరి కెళ్లే ముఖం కూడా లేదు. జనానా అనువత్తి నౌకరీకి చంటి పిల్లలు వుండొ టు.

అప్పు చెల్లించమ లేక పోతే ఇల్లు ఖాళీ చేయమని సేటు మరీ బెదరగొట్ట సాగాడు. ఓ సాయం కం వచ్చి మనసు లోని మాట చెప్పాడు బతుక్కింత నీడ యిస్తున్నాడు కాబట్టి దన లేకపోయాను. దానితో వాడాగలేదు. న సర్కారీ షనులకు నన్ను వజరానాగా చ్చి కొనసాగాడు. ఈ రొచ్చు గుంటలో చి ఎలా బయట పడాలో దిక్కు తోచ దు. పెరుగుతున్న పిల్లల అవసరాలు - ఆకలి - ఆశ్రయం - ఎలాగూ ఈ శరీరం తకడానికి ఆధారం అయింది. కాబట్టి దానే కొనసాగించాను. ఈ పనిలో కూడా తెలి గా వుండాలి. అదీ చేతకాలేదు. జీవితం ంత సమయం ఈయ లేదు. దాని ఫలితంగా రోగాలు వచ్చాయి. వయం చేసుకునే తాప తూ లేదు. ఈలోగా సేటు నా బయటి వ్యా రం చూసి తనకు పనికి రాదన్నట్లు ఇల్లు ఖాళీ చేయమనే బెదిరింపు కొనసాగించాడు ఇప్పుడు గడు వతం కూడా లేదు. ఉ న్న వన్నీ అమ్ముకున్నాం. చివరకు న్న బిచ్చ మెత్తుతున్నాడు. చిన్నది మ దుల ముందు నిల బడుతుంది. మేము ి గ్గా తినక వారం రోజులైంది.

ఇప్పుడు వడుపు వృత్తి నడవడం లేదు. శరీరం రోగాల పుట్ట అయింది. నాన్న కొన్ని రోజుల మనిషి. నేను మంచం దిగ లేని పరిస్థితి వస్తుందే మోనని భయంగా వుంది. చివరకు చిన్న దాన్ని సేటు మిగల నీయడని ఆందోళనగా వుంది. దాని పండుగ సరదా తీర్చడానికే ఈ నరక కూపంలోకి మిమ్మల్నిలాగాను .... .... క్ష మిం చండి .... ...."

స్వగతం చెబుతూ ఖందాకటి నుండీ ఏడుస్తున్న ఆమె యిప్ప డు వెక్కి వెక్కి ఏడ్వసాగింది. ఏం చే యాలో తోచలేదు. వెళ్ళి ఓదార్చడానికి ఆమె ను సమీపించాను.

నల్గురు యమదూతల్లా పైకి దూసుకు వచ్చారు-నన్ను తోసేశారు-ఆమెచేయి పట్టు కొని "చల్ ఛినాల్" అంటూ లాగారు-అడ్డుపడిన నన్ను నాలుగు దెబ్బలువేసి "దూర్ హట్ రండీబాజ్ కహీంకా" అంటూ నన్ను వెనక్కినెట్టి పడేశారు - ఆమెను ఈడ్చుకవెళ్ళారు.

మెట్లు దిగగానే పండుగమూట మోసుక వచ్చిన తండ్రి, బిడ్డ పోలీసుల కాళ్ళావేళ్ళా పడ్డారు—తోసిపారేసి ఈడ్చుకపోయారు-మూట చెల్లాచెదరైంది-పాపను ఓదార్చి నేను వెంట వెళ్ళాను. ఆ తల్లికి పిల్ల నోదార్చే వ్యవధే చిక్కలేదు.

నేను పోలీసు స్టేషనులో ఎంతగా వాదించినా వ్యభిచారం కేసు వదిలేది లేదన్నారు-మర్యాదస్తుల బస్తీలో పడుపువృత్తి నడుపుతున్నందుకు పచ్చి బూతులు తిట్టారు. రమీజాబీ కేసు తర్వాత పోలీసులు చాల పట్టుదలగా వున్నారు- ఆ పై కేసు వదల రాదని ఇలు ఆకట్టుపెట్టుకున్న సేటు ఫోన మీద ఫోన్లు కొడుతున్నాడు. ఆ సేటుమ కాదనే శక్తి జవాన్లకూ, అమీన్లకే కాదు మొత్తం డిపార్టుమెంటుకే లేదు. దీన్ని ఛాలెంజీగా తీసుకున్నాడు. ఎక్కిన నిచ్చెన కాదు మంచం తగులబెట్టాలనే అతని పట్టుదల-అన్నీ తెలుసుకొని వచ్చేశాను.

తిరిగివచ్చి పిల్లను ఓదార్చాను-ముసలాడు విపరీతంగా దగ్గుతున్నాడు-గొంతురంధ్రం నుండి కారుతున్న తెమడను శుభ్రం చేసుకుంటున్నాడు - పాప నీళ్ళు అందిస్తూంది-అలాగే కూచుండి ఒరిగాను.

"మాస్టర్‌సాబ్ ! ఉఠో మమ్మీకే పాస్ జానా హై" అంటూ పాప లేపింది. తెల్లని పైజామా, నీలం కుర్తా, గులాబీ ఓణీ వేసుకుంది. చమ్కీ గాజులతో నిలుచుంది-కాని కళ్ళల్లో విపరీతమైన దుఃఖం ముసురు కొస్తూంది-ముసలాడు ఎగపోస్తూ పేగులా పడివున్నాడు. క్షణం ఆలస్యం చేయకుండా బయల్దేరాం,

పోలీసు స్టేషనుకు చేరగానే అతికష్టం మీద ఆమెను చూడనిచ్చారు. ఇంకా అధికారు రాలేదు. ఆమె లాకప్పులో వుంది-పాప వెళ్ళి కటకటాల బైటనుండి కౌగలించుకొని వెక్కివెక్కి ఏడ్వసాగింది. తానే నీళ్ళు తుడుచుకొని తెచ్చిన అన్నం తిని పించింది. షీర్‌కుర్మాగ్లాసు ఇచ్చింది. మంచి నీళ్ళు పట్టింది. తల్లికి పండుగ స్త్రంగా తెల్లని తువ్వాలు ఇచ్చింది. దానిమీద రాత్రి బురదమరకలు ఉన్నాయి. తల్లి కళ్ళు తుడిచి "ఈద్ ముబారక్" అంది-"యా అల్లా!" అంటూ జమేదార్ పిపశత్వాన్ని తెలిపాడు. పిల్ల స్టేషను జవాన్లను కలిచివేసింది-అది కోర్టు వచ్చే సమయమైందని జవాన్లు కొందర పెట్టారు. మర్నాడు కోర్టులో హాజరుపరుస్తామని జమేదారు హామీ ఇచ్చాడు.

ఇంటికి వచ్చి చూసేసరికి ముసలాడు కన్ను తేలేశాడు. పండుగనాడు నల్గుర్ని పోగు చేసేసరికి చాల కష్టం అయింది. ఈ సంగతి చెప్పినా అధికార్లు ఆమెను వదల్లేదు. మసీదునుండి పాడెను సంపాదించా.

పాపం ముసాలాడు పండక్కోసమని సిల్కు లుంగీ తెచ్చుకున్నాడు. అదే అతడి చావుబట్ట "కఫన్" అయింది. ఏమైనా కాని మ్మని శవాన్ని పోలీసు స్టేషను ముందు మంచే పోనిమ్మన్నాను. శవాన్ని స్టేషను ముందు ఆపేసరికి ఆమెకి అఖరు చూపులు చూపించక తప్పలేదు. పండుగ జనం బాగా పోగయ్యారు. అక్కడి నుండి పక్క మసీదులో శవాన్ని పెట్టి ఆఖరి ప్రార్థన చేశారు ముర్షద్‌లు.

శవాన్ని మోస్తూ ఖబ్రస్తాన్ నడిచాను. ఈద్‌గాహ్ నుండి తిరిగి వస్తున్న జనం ఫకీర్లకు దానాలు చేస్తున్నారు. కౌగలించుకొని, ఈద్ ముబారక్‌లు చెప్పుకుంటున్నారు. ఒక వేశ్య తండ్రి శవానికి "కంధా" ఇయడానికి కొందరు జంకారు, కొందరు ఉత్సాహంగా ముందుకు వచ్చారు. బతికుండా దొరకని ఆధారం చచ్చాక దొరుకుతూంది.

ఒక దాత తన కోసం భద్రపరుచుకున్న సమాధి స్థానాన్ని ఆ పండుగ పూట దిక్కులేని శవానికిచ్చి గొప్ప "సవాబ్ (పుణ్యం) పొందాడు. ప్రాణానికి దొరకని చోటు కళేబరానికి దొరికింది. మళ్ళీ ప్రార్థనలు చేశారు. శవాన్ని బొందలో దించారు. ఆఖరి సారిగా అందరూ వందనాలు చేసి మట్టి పోయ సాగారు. పాప ఏడుస్తూ మట్టి పోసింది. బొందపూడ్చారు. బరువుతో వెళ్ళిన వాళ్ళం వట్టి చేతులతో వచ్చేశాం: వస్తూ వస్తూ, సహకరించిన యువకులతో ముసలాడి

చావుకు పోలీసులదే బాధ్యత అన్నాను.

మర్నాడు కోర్టు – ఈద్ మబారక్‌ల హడావుడి వల్ల వకీళ్లు సరిగ్గారాలేదు. కేసు నంబరు మీదికి తీసుకొనేసరికి మధ్యాహ్నం దాటింది. ఇమ్మోరల్ ట్రాఫిక్ కేస్ అన్నారు, మర్యాదస్తుల బస్తీలో ధంధా నడుస్తున్నది అని వాదించారు. సోదా చేయగా దొరికిన వ్యభిచార సామగ్రి చూపారు. అబద్ధానికి హద్దులు లేవని రుజువైంది. కోర్టు చెవులే కాని కళ్ళుండవని తేలిపోయింది. ఆమెకి శిక్ష పడింది.

పాపను భుజాన వేసుకొని ఆఫీసుల చుట్టూ తిరిగి ముసలాడు చచ్చిపోయినట్లయితే సర్టిఫికేట్ సంపాదించాను. ఇల్లు సోదా చేసినప్పుడు పోలీసు వారు తోయడం వల్లనే ముసలాడు చచ్చినట్లు కేసు పెట్టాను. సాక్ష్యాధారాలు సేకరించాను. నగుసరిని పోగు చేసి పోలీసులకు ఊపిరి సలపనీయకుండా చేశాను. మార్వాడీ సేటు ఇంటి తాళం వేయకుండా నా మనుషుల్ని తెచ్చి కాపలా వుంచాను–హైకోర్టు కెళ్ళి అన్యాయం జరిగిందని రుజువు చేసి ఆమె విడుదల సంపాదించాను.

తడిహేను రోజుల తర్వాత విడుదలైన ఆమెను పాప కౌగిలించుకొని ఏడ్చింది. జైల్లో ఆమె చాలా గొప్ప వ్యక్తులతో కలిసినట్లు చెప్పింది. ఆమెలో ఆత్మవిశ్వాసం అంకురించింది.

ఆమె, పాప, నేను దారిలోని హోటల్లోనే తిని బయటికి వచ్చేసరికి కోఠీలో రాఖీల బజారు సాగుతూంది. వరుగన పోయి రాఖీ తెచ్చి నా చేతికి కట్టింది ఆమె–ఆమె కొంగు బంగారం నా ముంజేతిమీద సంతకంలా మెరవసాగింది. ఏ పారితోషికం ఈయాలో ఆలోచిస్తుండగా నినాదాలు సమీపించాయి. ఒక కెరటం–ఒక ధైర్యం–ఒక ఆశ–ఒక ఊరేగింపు.

"దిక్కులేని ముస్లిం వనితల్ని అరబ్బు దేశాలకు అమ్మకండి! షేక్‌లు సాగిస్తూన్న ఆడపిల్లల వ్యాపారాన్ని ప్రతిఘటించండి! సంక్షేమ రాజ్యంలో అనాథలు వేశ్యలు కారాదు! స్త్రీలకు రక్షణలేని సమాజం పనికి రాదు! పనికిరాదు! అబలలమీద అత్యాచారాలు నశించాలి! నశించాలి! పోలీసు జులుం నశించాలి! హిందూ ముస్లిం ఐక్యత వర్ధిల్లాలి! జీనా హైతో మర్నా సీఖో! కదం కదం పర లడ్‌నా సీఖో!! ఈదోంకా ఈద్ షహీదోంకా ఈద్ ప్యారా హై!! ఆడది అన్నీ సహించే వంటింటి కుందేలు కాదు! అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడే ఆడపులి జిందాబాద్!! అభ్యుదయ మహిళా సంఘం వర్ధిల్లాలి!!!

పిడికిళ్ళనూ, ప్లేకార్డులనూ పైకెత్తిన నినాదాల హోరు సమీపించింది–భూకంపం పుట్టినట్లు, నేల ఈనినట్లు, చైతన్యం వెల్లి విరిసినట్లు, గతంమీద వర్తమానం యుద్ధం ప్రకటించినట్లు, భవిష్యత్తు విజయపతాకంలా ఎగురుతున్నట్లు, జారిపోయిన జీవితం దొరికినట్లు ఆమె ఉజ్జ్వలంగా చూడసాగింది.

ఆ ఊరేగింపులో ఎందరో స్త్రీలున్నారు–అన్నిమతాలవారు, అన్ని భాషలవారు, పిన్నలు, పెద్దలు నూతనోత్సాహంతో కనిపిస్తున్నారు. ఇంతటి పండుగ తానిదివరకు చూడలేదు–చూసిన పండుగలన్నీ సాక్షి కాలే–ఇది అన్నిరకాలవారినీ ఏకం చేస్తూన్న కన్నుల పండుగ.

ఆమె కళ్ళల్లో నిన్నటి విషాదాలు సన్నగిల్లసాగాయి–రేపటి విశ్వాసం జీవకళగా మారసాగింది–నేటిని పిడికిట్లోకి తీసుకోవాలనే ధైర్యం వచ్చేసింది. ఇలాంటిది ఇంతవరకూ దొరకక పోవడం వల్ల జీవితంలో చాల చాల పోగొట్టుకున్నట్లు భావించసాగింది. దీన్నొక ఈద్ గాహ్ యాత్రగా భావించి కొత్త అర్థం చెప్పుకుంది.

"ఇది పండుగలకు పండుగ – కన్నుల పండుగగా వుంది – చేర్దామా?"

"బహిన్? నీ మాట కోసమే ఎదురు చూస్తున్నాను – ఇందాక రాఖీ కట్టావు – సాంప్రదాయం ప్రకారం కానుక ఈయాలి. ఇదిగో ప్లేకార్డ్ ఇదేనా కానుక–" అడిగి అందజేశాను

"ఆడది అంటే అంగడి బొమ్మ కాదు ఒక సామాజిక శక్తి"–అని నేనిచ్చినప్లే కార్డుమీద రాసివుంది–నా భుజాల మీద ఎక్కి– ఇందాకటి నుండీ ఊరేగింపు చూస్తూ నినాదాలు వింటున్న పాప తనకంటే చిన్న వాళ్ళు చిన్నారి అట్టల్ని పట్టుకొని నడుస్తూ ఉన్నట్లు చూసింది–తనకూ కావాలని కోరింది–తెలిసిన వాళ్ళతో చెప్పాను–వాళ్ళు స్వాగతం చెబుతూ మరో అట్ట తెచ్చిచ్చారు–

"బాల్యానికి రక్షణ యవ్వనానికి క్రమశిక్షణ వృద్ధాప్యానికి విశ్రాంతి కావాలంటే హక్కుల కోసం పోరాడండి" ఆ ప్లేకార్డును పాపకిచ్చాను–ప్రతి నినాదం వచ్చినప్పుడల్లా చివరి మాటను పట్టుకొని అంటూంది–"లడ్‌నా సీఖో" అని గర్జిస్తూంది సన్నని గొంతుతో–సముద్ర కెరటంగా సాగిన మా ఊరేగింపు మదీనా హోటల్ ముందుకు వచ్చేసింది–ఇదివరకు అక్కడే రంజాన్ బజారు సాగింది–ఇప్పుడు అరబ్బు దేశాలనుండి వచ్చిన షేక్‌లు మదీనా హోటల్‌లో విడిది చేసివున్నారు– అక్కడే కాదు నగరం నిండా హోటళ్ళలో మకాం పెట్టారు–వారి బ్రోకర్లు వలలు పట్టుక తిరుగుతున్నారు–

మా ఊరేగింపు గొప్ప బహిరంగ సభగా మారింది–విపరీతమైన పోలీసు బందోబస్తువుంది–అయినా లెక్క చేయని ఆడ పులుల సమాఖ్యలాంటి అభ్యుదయ మహిళా సంఘం నాయకులు షేక్‌ల దురాగతాల్ని ఆడపిల్లల్ని అరబ్బు దేశాలకు అమ్మే వ్యాపారాన్ని అబలలమీద అత్యాచారాల్లో పడుపు వృత్తినీ ఖండిస్తూ ప్రసంగించారు–

"స్త్రీని ప్రాణం లేని పదార్థంగా భావించే విలాస దృక్పథం పోవాలి–స్త్రీని అంగడి బొమ్మగా మార్చి ఆడుకోరాదు–ఆమె చైతన్యవంతంగా మారుతున్న సమాజంలో ఒక నూతన శక్తి–సగానికి సగం ప్రపంచం ఆమెది–ఆమె అభివృద్ధి చెందని దే సమాజం అభివృద్ధి చెందదు – భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం జరిగే పోరాటాల్లో ఒక శక్తిగా స్త్రీ రూపొందాలి. అలా రూపొందకుండా అడ్డుకొనే అన్ని రకాల అభివృద్ధి నిరోధక భావాల్ని ప్రతిఘటించాలి. స్త్రీల మీద జరుగుతున్న అత్యాచారాల్ని ఖండిస్తున్నాం – స్త్రీని పోరాట శక్తిగా ప్రకటిస్తున్నాం."

అంటూ కరతాళ ధ్వనుల మధ్య తీర్మానాన్ని చదివింది, చదివి, దాన్ని సమర్థిస్తూ మాట్లాడింది ఎవరో కాదు రంభాని– ఆమె వేదిక దిగగానే చేయి కలిపి "ఈద్ ముబారక్" చెప్పాను. ఆ తర్వాత ఆమె పైఖరే మారిపోయింది – సంక్షోభంలో పడ్డ కథకు గమ్యం దొరికింది. *